నేడు బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

- హాజరుకానున్న ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్
- పార్టీ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు

అచ్చంపేట, ఏప్రిల్ 4: అచ్చంపేట పట్టణంలోని బీకే ప్యాలెస్‌లో శుక్రవారం ఉదయం 10 గంటలకు బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ హాజరుకానున్నారని పేర్కొన్నారు. సమావేశానికి అచ్చంపేట నియోజకవర్గం లోన్ని అచ్చంపేట, లింగాల, బల్మూర్, అమ్రాబాద్, పదర, వంగూరు, ఉప్పునుంతల, చారకొండ మండలాల పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, ఆర్ఎస్పీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

అచ్చంపేట మండలం దుబ్బతండాకు చెందిన జవహర్‌లాల్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. జవహర్‌లాల్ మృతి బాధాకరమని ఆయన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం అచ్చంపేట నియోజకవర్గంలో జరిగిన శుభకార్యాల్లో పాల్గొన్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న గువ్వల బాలరాజు

సమావేశాన్ని విజయవంతం చేయాలి

వంగూరు/ ఉప్పునుంతల, ఏప్రిల్ 4: అచ్చంపేట పట్టణంలో శుక్రవారం నిర్వహించే బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంటరీ స్థాయి సమావేశానికి మండలంలోని ముఖ్యనాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ పుల్లయ్యయాదవ్ గురువారం ప్రకటనలో పిలుపు నిచ్చారు.

బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని విజయవతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్‌రావు గురువారం ప్రకటనలో కోరారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఉప్పునుంతల మండలం నుంచి పార్టీకి చెందిన మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

రేపు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రాక

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాఅధ్యక్షుడు రాంచందర్‌యాదవ్

కొల్లాపూర్, ఏప్రిల్ 4 : పట్టణంలోని ఎస్ఎన్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం ఉదయం 10 గంటలకు బీఆర్ఎస్ కొల్లాపూర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు రాంచందర్‌యాదవ్, మాజీ జెడ్పీటీసీ జంబులయ్య తెలిపారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు సమావేశం నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరవుతున్నందున నియోజకవర్గంలోని బీఆర్ఎస్, స్వేరోస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు నిరంజన్, ఎంపీటీసీ శంకర్‌నాయక్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బ్రహ్మయ్య, కట్టా శ్రీనువాసులు, భాస్కర్‌గౌడ్, శ్రీనువాసులు, హరికృష్ణ, స్వేరోస్ తాలూకా ఇన్‌చార్జి మోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాలనర్సింహ

సమావేశంలో మాట్లాడుతున్న బాలనర్సింహ

చారకొండ, ఏప్రిల్ 4: వచ్చే ఎన్నికల్లో మోదీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాలనర్సింహ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో పదేండ్లు పాలించిన మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఈడీ, ఐటీ, సీబీఐలను ఉపయోగించుకొని ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అమలు కాని హామీలను ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత విస్మరిస్తోందన్నారు. రైతుబంధు, రుణమాఫీ వంటి పథకాల ఊసే ఎత్తడం లేదన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యుడు శ్రీనివాసులు, మండల కార్యదర్శి అశోక్, ఏఐవైఎఫ్ నాయకుడు శివకృష్ణ, నాయకులు సత్యం, మద్ది నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★Wanted Agents, Associates Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253.
NT-311882-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

పోలింగ్ అధికారుల పాత్రే కీలకం

- సిబ్బందికి పక్కాగా శిక్షణ ఇవ్వాలి
- గత సమస్యలు పునరావృతం కాకుండా చూడాలి
- మార్గదర్శకాలపై అవగాహన ఉండాలి
- జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్‌కుమార్, హాజరైన అధికారులు

నాగర్‌కర్నూల్ టౌన్, ఏప్రిల్ 4 : ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. లోక్‌సభ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవలంబించాల్సిన విధివిధానాలు, పోస్టల్ బ్యాలెట్ వినియోగం తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. గురువారం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు బాధ్యతలపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ అధికారులకు ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన ఉండాలని, మాక్‌పోల్ నిర్వహణ, ఈవీఎంల పనితీరు, బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లు కనెక్షన్లు, వాటి పనితీరు, మరమ్మతు చర్యలు వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన ఉండాలన్నారు. ఇప్పటికే తొలి విడుత శిక్షణ ఇచ్చామని, ఎన్నికల నిర్వహణ విధానంలో భాగంగా బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్‌ల అమరిక వంటి వాటిపై పూరి పరిజ్ఞానం ఉండాలన్నారు. పోలింగ్ అనంతరం సమర్పించే స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ కవర్స్, పీవో డైరీ, 17 ఏ 17 సీ ఫామ్‌లపై తలెత్తే సందేహాలను నివృత్తి చేశారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై పీవోలు, ఏపీవోలకు అవగాహన కోసం హ్యాండ్ బుక్ అందజేస్తున్నామని, అందులోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదవాలని సూచించారు. ఫారం -7లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను పోలింగ్ స్టేషన్ బయట ఏర్పాటు చేయాలన్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్‌లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. అనంతరం ఎన్నికల సిబ్బంది గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎదుర్కొన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ట్రైనింగ్ అండ్ మేనేజ్‌మెంట్ నోడల్ ఆఫీసర్ గోపాల్, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం

- కల్వకుర్తి డీఎం సుభాషిణి

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 4: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని కల్వకుర్తి డిపో మేనేజర్ సుభాషిణి అన్నారు. గురువారం కల్వకుర్తి డిపోలో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని కోరారు. కల్వకుర్తి డిపో ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలందిస్తామని, డిపో అభివృద్ధికి ప్రయాణికులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి పన్ను సకాలంలో చెల్లించాలి

- మున్సిపల్ కమిషనర్ నరేశ్‌బాబు

నాగర్‌కర్నూల్ టౌన్, ఏప్రిల్ 4 : ప్రజలు ఇంటిపన్నును సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ నరేశ్‌బాబు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ పురపాలక చట్టం 2019 సెక్షన్ 100 (1) ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నులు ఏప్రిల్ 30లోగా ముందస్తుగా చెల్లిస్తే వారికి ఇంటి పన్నులో 5శాతం రాయితీ అవకాశం ఉంటుందన్నారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పది కిలోల కణతి తొలగింపు

అచ్చంపేట రూరల్, ఏప్రిల్ 4: పట్టణంలోని ప్రభుత్వ దవాఖానాలో గురువారం ఓ మహిళకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ డాక్టర్లతో కలిసి శస్త్రచికిత్స చేసి పది కిలోల కణతిని తొలగించారు. దవాఖాన సూపరింటెండెంట్ ప్రభు కథనం ప్రకారం బల్మూరు మండలం కొండనాగులకు చెందిన మహిళ ఏడాదిగా కడుపు నొప్పితో బాధపడుతుండగా స్థానికులు ఎమ్మెల్యే వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి శస్త్ర చికిత్సకు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ దవాఖాన వైద్యులకు సూచించారు. గురువారం ఆయన ముగ్గురు డాక్టర్లతో కలిసి మహిళకు శస్త్ర చికిత్స నిర్వహించి దాదాపు 10కిలోల కణతిని తొలగించినట్లు తెలిపారు.

శస్త్ర చికిత్సగురించి వివరిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అభివృద్ధి పనుల పరిశీలన

కొల్లాపూర్, ఏప్రిల్ 4 : పట్టణంలోని ఐదో వార్డులో రూ. కోటి వ్యయంతో చేపట్టిన శ్మశానవాటిక అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ మహెమూదాబేగం, కౌన్సిలర్ శ్రీదేవీగౌతంగౌడ్ గురువారం పరిశీలించారు. వాల్మీకులకు ఇబ్బందులు కలుగకుండా శ్మశానవాటిక చుట్టూ ప్రహారీ నిర్మాణం, ప్రజల సౌకర్యార్థం ఇతరత్రా పనులు చేపట్టినట్లు వైస్ చైర్‌పర్సన్ తెలిపారు. ఐదో వార్డులో పారిశుధ్యం, నీటి సరఫరా, వీధిదీపాలను మెరుగుపర్చినట్లు ఆమె పేర్కొన్నారు. వీరి వెంట మున్సిపల్ వర్క్ ఇన్‌స్పెక్టర్ మణ్యం, ఖాదర్‌బాషా తదితరులున్నారు.

ఆట సామగ్రి పంపిణీ

క్రికెట్ కిట్లు అందజేస్తున్న క్లాస్‌మేట్ క్లబ్ సభ్యులు

తాడూరు, ఏప్రిల్ 4 : మండలంలోని అల్లాపూర్ యూపీఎస్‌కు క్లాస్‌మేట్ క్లబ్ తరపున ఆట సామగ్రి పంపిణీ చేశారు. ఇదే రోజున 2011లో భారత్ క్రికెట్ వరల్డ్ కప్ గెలిచిన సందర్భంగా గురువారం నాగర్‌కర్నూల్ క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సామగ్రిని అందజేసినట్లు సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు రవి, మోహన్‌సాగర్, క్లాస్‌మేట్ క్లబ్ మండల అధ్యక్షుడు మలేశ్, రమణకుమార్, భాజా, పరమేశ్వర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

బిజినేపల్లి, ఏప్రిల్ 4 : ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని వెంకటాపూర్ సమీపంలో చోటుచేసుకున్నది. ఎస్సై నాగశేఖర్‌రెడ్డి కథనం మేరకు.. నాగర్‌కర్నూల్ మండలం నాగనూల్ గ్రామానికి చెందిన కృష్ణయ్య (65) గురువారం పాలెం నుంచి నాగర్‌కర్నూల్ వైపు బైక్‌పై వెళ్తున్నాడు. ఈక్రమంలో బైక్ అదుపుతప్పి కిందపడగా కృష్ణయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనపై మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉగాది మహోత్సవాలకు సర్వం సిద్ధం

- మల్లన్న దర్శనానికి లక్షలాదిగా తరలివస్తున్న భక్తులు
- కాలినడక భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు
- ఈవో పెద్దిరాజు

శ్రీశైలానికి కాలినడకన వస్తున్న భక్తులు

శ్రీశైలం, ఏప్రిల్ 4 : శ్రీశైల మహా క్షేత్రంలో ఈ నెల 6 నుంచి 10 వరకు నిర్వహించనున్న ఉగాది ఉత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. ఉగాది ఉత్సవాల సందర్భంగా కర్నాటక, మహారాష్ట్ర యాత్రికులతోపాటు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి కాలినడకన లక్షలాదిగా భక్తులు తరలి వస్తున్నారు. దీంతో క్షేత్ర పురవీధులు కిటకిటలాడుతున్నాయి. ఉత్సవ రోజుల్లో లింగ దర్శనం ఉండదని కేవలం అలంకార దర్శనం మాత్రమే ఉంటుందని ఈవో పెద్దిరాజులు తెలిపారు ఆలయ అనుమతులతో పలు స్వచ్ఛందసేవా సంస్థల ఆధ్వర్యంలో కాలినడకన వచ్చే భక్తులకు మార్గమధ్యలో అన్నదానాలు, తాగునీరు అందిస్తున్నారు. ప్రస్తుతం స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు సుమారు నాలుగు నుంచి ఆరు గంటల సమయం పడుతుందని ఆలయ అధికారులు తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా జిల్లా రెవెన్యూ, ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అటవీ ప్రాంతం నుంచి కాలినడకన వచ్చే వారికి వైద్య సేవలందించేందుకు ఆలయ దవాఖానలో ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.

సద్వినియోగం చేసుకోవాలి

కాలినడకన వచ్చే యాత్రికులకు సౌకర్యవంతంగా ఉండేలా వేసిన చలువ పందిళ్లు, లడ్డూ ప్రసాదాలు, అన్నదాన వితరణ వంటి వసతులను సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ఈవో సూచించారు. అదే విధంగా కైలాస ద్వారం, హరకేశ్వరం, సాక్షిగణపతి ఆలయాలతోపాటు వివిధ ప్రాంతాల్లో స్వచ్ఛంద సంస్థలు, శివసేవకులు సహకరించాలని కోరారు.

ఆలయ సిబ్బందికి సహకరించాలి

శ్రీశైల దేవస్థానానికి దర్శనం కోసం వచ్చే భక్తులు ఆలయ సిబ్బందికి సహకరించాలని ఈవో పెద్దిరాజు సూచించారు. ఉత్సవాలకు వచ్చే భక్తుల రద్దీ దృష్ట్యా పూర్తి ఏర్పాట్లు చేసినప్పటికీ వాటిని సద్వినియోగపరుచుకుని తోటి యాత్రికులకు ఇబ్బందులు కలగనివ్వకుండా ఉండాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అదే విధంగా క్షేత్ర పురవీధుల్లోకి భక్తులు సొంత వాహనాలతో వస్తుండటంతో తీవ్ర ఇబ్బందులే కాకుండా ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనాలను నిలిపేందుకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ముఖ్యంగా క్యూలైన్లు, కంపార్ట్‌మెంట్లలో వేచి ఉండే భక్తులు సంయమనం పాటించాలని కోరారు. అన్నదాన భవనం, భక్తులు వేచి వుండే ప్రదేశాలు, కమాండ్ కంట్రోల్ రూంలో ఏర్పాట్లను ఈవో పరిశీలించి అన్ని విభాగాల సమన్వయంతో పనిచేయాలని ఆలయ సిబ్బందికి సూచించారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- డీఆర్డీఏ డీపీఎం అరుణాదేవి

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అరుణాదేవి

నాగర్‌కర్నూల్ టౌన్, ఏప్రిల్ 4 : ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఏ డీపీఎం అరుణాదేవి సూచించారు. మండలంలోని శ్రీపురంలో ఐకేపీ గ్రామ సమైక్య మహిళాసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ధాన్యాన్ని తీసుకొచ్చే రైతులు తేమ శాతం తక్కువగా ఉండేలా, తాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఐఏపీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 104కు గానూ గురువారం వరకు 40 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు వివరించారు. కేంద్రాల్లో రైతులకు తగిన సౌకర్యాలు కల్పించామన్నారు. కార్యక్రమంలో ఏపీఎం ప్రభాకర్, సీసీలు, రైతులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఊర్కొండ, ఏప్రిల్ 4: మండలంలోని ఊర్కొండపేట, బొమ్మరాజు పల్లి, జకినాల పల్లిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఐకేపీ సీసీ సునీల్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటా రూ. 2,203, సాధారణ రకానికి రూ.2,183 మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. రైతులు ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు నెంబర్ బ్యాంక్ అకౌంట్‌కు లింక్ చేసుకున్నాకే వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తేవాలని సూచించారు. కార్యక్రమంలో వీవోఏ ఆంజనేయులు గౌడ్, తిరుపత్ రెడ్డి, కృష్ణయ్య, యాదగిరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల, ఏప్రిల్ 4: వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రలోని సింగిల్ విండో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాసంగిలో సాగు చేసిన వరి ధాన్యాన్ని దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈవో, పీఏసీఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

దళారులకు అమ్మొద్దు

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 4 : ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సింగిల్‌విండో సీఈవో ఎండీ సిరాజ్ పేర్కొన్నారు. మండలకేంద్రంలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించి మాట్లాడారు. పెద్దకొత్తపల్లి సింగిల్‌విండో పరిధిలోని ఆయా గ్రామాల రైతులు ఈ కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి ధర రూ.2,203లు, బీ గ్రేడ్ రకానికి రూ.2,180గా నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో సిబ్బంది తదితరులున్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

- ఎంపీపీ రజితాభాస్కర్‌గౌడ్

మండల సభలో మాట్లాడుతున్న ఎంపీపీ రజిత

కొల్లాపూర్, ఏప్రిల్ 4 : ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో కృషిచేయాలని ఎంపీపీ రజితాభాస్కర్‌గౌడ్ అధికారులకు సూచించారు. పట్టణంలో గురువారం నిర్వహించిన మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ అధ్యక్షత వహించి మాట్లాడారు. అధికారులు ప్రజలతో మమేకమై సేవ చేసి వారి అభిమానాన్ని చూరగొనాలని సూచించారు. సభలో ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ బిల్లులు మాఫీ చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ ఏమైందని? చింతలపల్లి, రామాపురం ఎంపీటీసీలు నాగేంద్రమ్మ, వరలక్ష్మి విద్యుత్‌శాఖ ఏఈ రాకేశ్‌రెడ్డిని ప్రశ్నించారు. స్పందించిన ఏఈ తెల్లరేషన్‌కార్డుదారుడై, 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించుకుంటే ఈనెల నుంచి బిల్లు వచ్చినా చెల్లించొద్దని సమాధానమిచ్చారు. మిషన్ భగీరథ ఏఈ సాధిక్ మాట్లాడుతూ తాగునీటి కోసం 6టీఎంసీల నీరు నిల్వ ఉన్నదన్నారు. ఎల్లూరు రిజర్వాయర్ ద్వారా కొల్లాపూర్ మండలంలోని 16 జీపీలకు తాగునీటిని అందిస్తున్నట్లు వివరించారు. ఈ చింతలపల్లి ఎంపీటీసీ మాట్లాడుతూ తమ గ్రామంలో కేవలం అరగంట మాత్రమే నీటిని వదిలి నిలిపేస్తున్నారని సభ దృష్టికి తెచ్చారు. కాగా పశుసంవర్ధక, ఉద్యానవన, అటవీ, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఎక్సైజ్, మత్స్యశాఖల అధికారులు సభకు గైర్హాజరయ్యారు. సమావేశంలో ఎంపీడీవో పట్టాభిరామారావు, డీటీ విష్ణువర్ధన్‌రావు, అధికారులు విష్ణువర్ధన్‌రావు, తిరుపతయ్యయాదవ్, రమేశ్, డాక్టర్ చంద్రశేఖర్, స్వాతి, సత్యనారాయణయాదవ్, మధుకుమార్, ఏఈ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి

- డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్

నాగర్‌కర్నూల్ టౌన్, ఏప్రిల్ 4 : జిల్లాలో ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి సుధాకర్‌లాల్ గురువారం ప్రకటనలో సూచించారు. తీవ్రమైన ఎండ, వేడిగాలులు వీచినప్పుడు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. తప్పనిసరి బయటకు వస్తే వెంట గొడుగు తీసుకెళ్లాలని, ఆ సమయంలో తెల్లని లేదా ఇతర రంగులు, కాటన్, నూలు వస్త్రాలు ధరించాలన్నారు. తలకు టోపీ లేదా రుమాలును ధరించాలని, నీరు, ద్రావణాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్, ఓరల్ రీ హైడ్రేషన్ ద్రావణాలను తరచుగా తాగాలన్నారు. ఉదయం 10గంటల్లోపు, సాయంత్రం ఐదుగంటల తర్వాతే ఆరుబయట పనులు చేసుకోవాలన్నారు. ఈ ఏడాది ఎండలు, వడగాల్పుల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రజల అవగాహన కోసం జిల్లాలోని అన్ని పీహెచ్‌సీల పరిధిలోని తాసీల్దార్, మండలపరిషత్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్లు, గ్రామ పంచాయతీల్లో ఓఆర్ఎస్ కార్నర్‌లను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

ఆడపిల్లలను రక్షించుకుందాం

అచ్చంపేటరూరల్, ఏప్రిల్ 4: ఆడపిల్లలను రక్షించుకుందామనిఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, హెబ్స్ ఉమెన్ వెంకటమ్మ అన్నారు. మండలంలోని బొమ్మనపల్లిలో గురువారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రం, హైస్కూల్‌లో బేటీబచావో-బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ లింగ వివక్షత పాటించకూడదని, ఆడ పిల్లల అక్షరాస్యతా శాతాన్ని పెంచాలని, కిశోర బాలికలు రక్తహీనత ను అధిగమించాలని సూచించారు. అనంతరం బేటీబచావో, బేటీపడావో పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరోజ,జానకిరాములు,అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు , ఆశ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

అచ్చంపేట